# వరంగల్ వాయిస్ కార్యాలయాన్ని సందర్శించిన ఎన్ఆర్ఐ



అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీలో నివాసముంటున్న ప్రవాస భారతీయుడు విశ్వసత్యనారాయణ(రాజు) శనివారం సాయంత్రం వరంగల్ వాయిస్ కార్యాలయాన్ని సందర్శించారు. శాయంపేట మండలం గట్ల కానిపర్తి గ్రామానికి చెందిన సత్యం గత రెండు దశాబ్దాలుగా అమెరికాలో ఉద్యోగం చేస్తూ అక్కడే స్థిరపడినారు. ఆయన చదువు సంధ్యలన్నీ వరంగల్‌లో కొనసాగాయి. ఆయన పత్రికా కార్యాలయాన్ని సందర్శించడంపై ఎడిటర్ గడ్డం కేశవమూర్తి, న్యూస్ నెట్ వర్క్ ఇంచార్జి సామల సూర్యప్రకాశ్, డెస్క్ ఇంచార్జి గోలి రవి, జర్నలిస్టులు సిద్దోజు రాకేశ్, పూజారి విజయ్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. -వరంగల్ వాయిస్, వరంగల్


# వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 337 | శనివారం | 27 జులై 2024 | పేజీలు : 08 | వెల రూ. 5


# అవిశ్వాస గండం






వివరాలు 2లో..

మరిపెడలో పాలిటిక్స్ ఒక్కసారిగా హీటెక్కాయి. ఇంతకాలం కలిసి మెలసి ఉన్నవారు ఒకరిపై ఒకరు కత్తులు దూసుకుంటున్నారు. నువ్వెంత అంటే నువ్వెంత అనే స్టేజికి వచ్చారు. దొంగ చాటుగా దెబ్బ తీసేందుకు తెర వెనుక పావులు కదుపుతున్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత ఆ పార్టీ కౌన్సిలర్లలో మార్పు వచ్చింది. సొంత పార్టీలోనే అసమ్మతి సెగలు కక్కడంతో అదే పార్టీకి చెందిన పలువురు కౌన్సిలర్లు మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాసానికి సిద్ధపడుతున్నారు. అయితే పాలక వర్గానికి మరో ఆరు నెలలు మాత్రమే గడువు ఉన్నప్పటికీ చైర్మన్‌ను గద్దె దింపడం ద్వారా లబ్ది పొందాలని ఎత్తులు వేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. మాజీ ఎంపీ, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రామసహాయం సురేందర్ రెడ్డికి అనుంగు శిష్యుడిగా గుర్తింపు పొందిన వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డికి నేరుగా చైర్మన్ సీటులో కూర్చునే అవకాశం లేనందున ఇంచార్జి చైర్మన్‌గా మరిపెడను ఏలేందుకు పక్కా ప్లాన్ వేసినట్లు పుకార్లు షికారు చేస్తున్నాయి. వీరి కనుసన్నల్లోనే తొమ్మిది మంది కౌన్సిలర్లు కలెక్టర్‌ను కలిసి అవిశ్వాస తీర్మానం నోటీసులు ఇచ్చారు. ఇదిలా ఉండగా రాజకీయంగా పబ్బం గడుపుకునేందుకే తనపై అవిశ్వాసం పెడుతున్నారంటూ మన్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ సింధూర-రవి ఆరోపిస్తున్నారు. -వరంగల్ వాయిస్, మరిపెడ

- మరిపెడ మున్సిపల్ చైర్ పర్సన్‌పై అసమ్మతి సెగలు
- సొంత పార్టీ లోనే వేరు కుంపటి
- కలెక్టర్‌కు నోటీసులు అందజేసిన కౌన్సిలర్లు
- తెర వెనుక భారీ స్కెచ్ ఉన్నట్లు ప్రచారం
- పాలకవర్గానికి మరో ఆరు నెలలే గడువు



8లో..

## పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వం వద్దు

బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే


1,2 డివిజన్లలోని పలు ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పర్యటన




5 లో..

## ప్రజా సమస్యలే ఛానల్ గొంతుక కావాలి

డీపీఆర్వో భానుప్రసాద్

# అవిశ్వాస గండం



**మరిపెడ మున్సిపల్ చైర్ పర్సన్ పై అసమ్మతి సెగలు**

**సొంత పార్టీ లోనే వేరు కుంపటి**

**కలెక్టర్ కు నోటీసులు అందజేసిన కౌన్సిలర్లు**

**తెర వెనుక భారీ స్కెచ్ ఉన్నట్లు ప్రచారం**

**పాలకవర్గానికి మరో ఆరు నెలలే గడువు**

**వరంగల్ వాయిస్, మరిపెడ :** రాష్ట్రంలో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ నేతల చూపు కాంగ్రెస్ పై పడింది. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే పలువురు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో మరిపెడ మున్సిపాలిటీలో బలంగా ఉన్న బీఆర్ఎస్ లో కూడా లుకలుకలు ప్రారంభమయ్యాయి. మరిపెడలో మున్సిపాలిటీలో మొత్తం 15 మందీ బీఆర్ఎస్ కౌన్సిలర్లే కావడంతో ప్రతిపక్షమే లేకుండా పోయింది. ఇటీవలి కాలంలో బీఆర్ఎస్ కు చెందిన ఒకరు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో మరిపెడ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి ప్రాతినిధ్యం లభించింది. అయితే డోర్నకల్ ను కొన్ని సంవత్సరాలపాటు ఏకచక్రాదిపత్యంగా ఏలిన మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రామసహాయం సురేందర్ రెడ్డి తన అనుంగు శిష్యుడైన వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డితో కలిసి తెర వెనక చక్రం తిప్పులూ అవిశ్వాసానికి తేర లేపారు. ఎలాగైనా చైర్ పర్సన్ గుగులోత్ సింధూరరవిని గద్దె దింపాలన్న లక్ష్యంతో పావులు కదుపుతున్నారు.

## కలెక్టర్‌కు నోటీసులు..

మొత్తం 15 మంది కౌన్సిలర్లలో 14 మంది బీఆర్ఎస్ కు చెందిన వారుకాగా ఒకరు కాంగ్రెస్ పార్టీ చెందిన కౌన్సిలర్ ఉన్నారు. పాలనాపరమైన నిర్ణయాల్లో ఆలస్యం, ప్రజా సమస్యల పరిష్కారంలో చైర్ పర్సన్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ అవిశ్వాసిని తెర లేపారు. రెండు గ్రూపులుగా విడిపోయిన బీఆర్ ఎస్ కౌన్సిలర్లు కొందరు చైర్ పర్సన్ కు అండగా నిలువగా, మరికొందరు వైస్ చైర్మన్ కు మద్దతు తెలిపారు. వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డికి తనతో పాటు తొమ్మిది మంది మద్దతు ఉండగా, చైర్ పర్సన్ గుగులోత్ సింధూరరవికి తనతో కలుపుకొని ఐదుగురి మద్దతు మాత్రమే ఉంది. అయితే కాంగ్రెస్ పార్టీలో చేరిన కౌన్సిలర్ కూడా రామసహాయం సురేందర్ రెడ్డి చెప్పిన వ్యక్తికే మద్దతుగా నిలిచే అవకాశం ఉన్నందున ఆయనకు మొత్తం పది మంది సభ్యుల లభిస్తోంది. తాజాగా అవిశ్వాసం పెట్టిన తొమ్మిది మంది కౌన్సిలర్లలో నలుగురు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, మాజీ గ్రంథాలయ చైర్మన్ గుడిపుడి నవీన్ రావుల సూచన మేరకు బీఆర్ఎస్ కు అనుకూలంగా ఓటు వేస్తామని వాదా చసినట్లు ప్రచారం సాగుతోంది. ఇదే జరిగితే చైర్ పర్సన్ గుగులోత్ సింధూరరవికి తొమ్మిది మంది మద్దతు లభించినట్లు అవుతుంది. దీంతో అవిశ్వాసం వీగిపోయే అవకాశం ఉంది.

## సమస్యగా మారిన రిజర్వేషన్..

మరిపెడ మున్సిపాలిటీ చైర్మన్ పదవిని ఎస్టీ మహిళకు రిజర్వ్ చేశారు. అదే విధంగా వైస్ చైర్మన్ పదవిని జనరల్ అయ్యింది. మరిపెడ మున్సిపాలిటీలో 15 వార్డులకు గాను 15 మంది బీఆర్ ఎస్ పార్టీకి చెందిన వారే కౌన్సిలర్లుగా ఎన్నికయ్యారు. చైర్పర్సన్ ఎస్టీ మహిళకు కేటాయించడంతో 15 వార్డు కౌన్సిలర్ గుగులోత్ సింధూరరవిని మున్సిపల్ చైర్పర్సన్ గా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అదే విధంగా వైస్ చైర్మన్ జనరల్ కావడంతో రామసహాయం సురేందర్ రెడ్డి ప్రియ శిష్యుడిగా పేరుగడించిన ముదిరెడ్డి బుచ్చిరెడ్డికి ఆ పదవి దక్కింది.

## చైర్మన్ కోసం భారీ స్కెచ్..

మరిపెడ మున్సిపాలిటీ చైర్మన్ పదవి ఎస్టీ మహిళకు రిజర్వ్ కావడంతో ఆ సీటులో కూర్చునేందుకు వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డికి లేకుండా పోయింది. దీంతో తలలు పండిన రాజకీయ నాయకులు భారీ స్కెచ్ వేసినట్లు ప్రచారం సాగుతోంది. చైర్ పర్సన్ ను పదవినుంచి తప్పించడంతో ఆ సీటు ఖాళీ ఏర్పడుతుంది. దీంతో వైస్ చైర్మన్ గా ఉన్న ముదిరెడ్డి బుచ్చిరెడ్డికి ఇంచార్జి చైర్మన్ గా బాధ్యతలు అప్పగిస్తారు. గతంలోనూ అప్పటి ఎమ్మెల్యే రెడ్యానాయక్ అండదండలతో వైస్ ఎంపీపీ ఒకరు ఇంచార్జి ఎంపీపీగా రెండున్నర సంవత్సరాలకు పైగానే పనిచేశారు. ఇదే ఒరవడిని కొనసాగిస్తూ మరిపెడ మున్సిపాలిటీకి ఇంచార్జి చైర్మన్ గా ముదిరెడ్డి బుచ్చిరెడ్డి పూర్తి కాలం పనిచేసేలా భారీ స్కెచ్ వేసినట్లు ప్రచారం సాగుతోంది.

## రాజకీయ పబ్బం కోసమే..

**– గుగులోత్ సింధూర, మునిసిపల్ చైర్ పర్సన్**



ఎవరిపై అవినీతి ఆరోపణలు ఉన్నాయో పట్టణ ప్రజలకు తెలుసునని మునిసిపల్ చైర్ పర్సన్ గుగులోత్ సింధూరరవి అన్నారు. ఎలాంటి అవినీతి లేకుండా, ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనిచేశామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో గత సీఎం కేసీఆర్ మున్సిపాలిటీలకు రూ.25 కోట్లు మంజూరు చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో మంజూరైన నిధులు వెనెక్కి మల్లినవి. రెండు సంవత్సరాలు కరోనాతో పనులు నిలిచి పోయాయి. కొన్ని నెలలు ఎన్నికల కోడ్ తో చేపట్టాల్సిన పనులు నిలిచిపోయాయన్నారు. కొన్ని పనులు జరగాల్సి ఉన్నాయని, కొన్ని పనులకు టెండర్లు అయ్యాయని ఆమె తెలిపారు. ప్రతి నెల సిబ్బందికి పెండింగ్ లేకుండా జీతాలు చెల్లిస్తున్నామని గుర్తు చేశారు. అధికారులు, కౌన్సలర్ల సమన్వయంతో ముందుకు వెల్తున్నామన్నారు.

# చినుకులు తెచ్చే చింతలు

- జాగ్రత్తలే ప్రాథమిక చికిత్స
- డాక్టర్ పావుశెట్టి శ్రీధర్, హోమియో ఫిజీషియన్



వర్షం పడగానే గుంటలలో నీరు నిలువ ఉండి, మురికి నీరుగా మారిన తరువాత ఆ నీటిలో దోమలు నివాసాలు ఏర్పరచుకుని విపరీతంగా వృద్ధి చెందుతాయి. ఇక్కడే అభివృద్ధి చెందిన దోమకాటు వల్ల వచ్చే వ్యాధుల్లో తీవ్రమైనవి డెంగ్యూ, చికున్ గున్యా, మెదడు వాపు, మలేరియా. ఈ వ్యాధులను సకాలంలో నయం చేయకపోతే మరణాలు కూడా సంభవిస్తాయి. అలాగే వర్షాలు పడిన చోట నీరు కలుషితం కావడంతో అతిసార వ్యాధి సంభవిస్తుంది.

## డెంగ్యూ లక్షణాలు..

జ్వరం, ఎముకల నొప్పులు, కళ్లలోనుంచి నీరు కారడం, కళ్లు కదలించడం కష్టంగా మారడం, ఆకలి తగ్గి, వాంతి అయ్యేట్లు ఉండటం, శరీరంపై దద్దుర్లు, పొక్కులు రావడం, ముక్కులోనుంచి రక్తం పడటం, రక్త విరేచనాలు, తలనొప్పి విపరీతముగా ఉండటం.

**కారణాలు:** డెంగ్యూ వైరస్, ఏడిస్ ఈజిప్ట దోమలు.

**జాగ్రత్తలు:** డెంగ్యూ సోకిన వ్యక్తిని వెంటనే ఆసుపత్రికి చేర్చాలి. రోగికి తరచూ ద్రవపదార్థాలు ఇవ్వాలి. అవసరమైతే రక్తమార్పిడి చేయాలి. దోమలు నిలువ ఉండే ఆవాసాల్కైన నీళ్ల తొట్టిలు, టైర్లు, పాడైపోయిన కూలర్లలోని నీళ్లు నిలువ ఉండకుండా వాటిని తొలగించాలి.




## చికున్‌గున్యా లక్షణాలు..

చికున్‌గున్యా ప్రాణాంతక వ్యాధి కానప్పటికీ మనిషిని కదలలేని స్థితికి చేర్చి, శారీరకంగా, మానసికంగా కృంగిపోయేట్లు చేస్తుంది. వైరస్ సోకిన వెంటనే ఆధిక జ్వరం, తీవ్రమైన కీళ్లనొప్పులు ఉండి మనిషి కదలలేని స్థితి ఏర్పడుతుంది. తలనొప్పి, నిద్ర లేమి బాధిస్తాయి. వ్యాధి తీవ్రత 5 నుంచి 7 రోజులు వరకు ఉంటుంది.

**జాగ్రత్తలు:** శరీరంలోని ద్రవాలు, లవణాలు అన్నీ తగ్గిపోతాయి. కనుక ఆహార పానీయాలు సక్రమంగా ఉండే విధంగా చూడాలి. లేకపోతే ప్రాణాపాయానికి దారి తీస్తుంది. దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలి. నీళ్లు నిలువ ఉండకుండా జాగ్రత్త వహించాలి.

## మలేరియా..

మలేరియా జ్వరం ప్రతియేటా ఎక్కువగా వర్షాలు పడిన తరువాత దోమల వల్ల వ్యాప్తి చెందుతుంది.

**కారణాలు:** మలేరియా ప్రోటోజోవా జీవి అయిన ప్లాస్మోడియం ద్వారా సోకుతుంది. ఆడ ఎనాఫిలిస్ దోమ కుట్టడం ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది.

**లక్షణాలు:** జ్వరం తీవ్రంగా ఉండటంతో పాటు చలి ఎక్కువగా ఉంటుంది.

**జాగ్రత్తలు:** దోమలను నివారించడం ద్వారా ఈ వ్యాధిని అరికట్టవచ్చు. దోమతెరలు వాడాలి. నీళ్లు నిలువ ఉండకుండా చూసుకోవాలి.

## అతిసార..

వర్షాకాలంలో సాధారణంగా అతిసార కలుషిత నీరు ద్వారా ఎక్కువగా ప్రబలుతుంది. ఈ వ్యాధికి గురైన వారికి ఉన్నట్లుండి వాంతులు, విరేచనాలు అవుతాయి. కొందరిలో జ్వరం రావడం, విపరీతమైన కడుపు నొప్పి, నోరు ఎండిపోవడం, కాళ్లు లాగడం వంటి లక్షణాలు ఉంటాయి. ఈ వ్యాధిలో ప్రధానంగా వాంతులు విరేచనాలు త్వరగా తగ్గించడానికి మందులు వాడాల్సి ఉంటుంది.

**వ్యాధి లక్షణాలు :** విరేచనాలు, వాంతులు ఉన్నట్లుండి ఒకేసారి పెద్ద మొత్తంలో అవుతాయి. తద్వారా శరీరంలోని నీటి శాతం తగ్గిపోయి డీహైడ్రేషన్ స్థితి ఏర్పడుతుంది. ఇలాంటి స్థితిలో చర్మాన్ని పైకి లాగి వదిలితే అలాగే ఉండిపోతుంది. వృద్ధుల్లో చర్మం ముడతలు పడి ఉంటుంది. కళ్లు గుంటల్లాగా ఉండటంతోపాటు చాలా నీరసంగా ఉంటుంది. అతిసార వ్యాధి తీవ్రత బాగా ఎక్కువగా ఉన్నప్పుడు నాడి వేగంగా ఉంటుంది. కొన్ని సందర్భాల్లో నాడి తెలియకుండా ఉంటుంది.

రక్తపోటు తగ్గిపోతుంది. రక్తపోటు నమోదు చేయలేని స్థితికి కూడా జారిపోతుంది. శరీరం చల్లబడి రోగి అపస్మారక స్థితిలో ఉండి, కోమాలోకి వెళ్లిపోయి మరణం సంభవిస్తుంది.

**నివారణ:** అతిసార వ్యాధి వల్ల శరీరం నీటిని, లవణాలను అత్యధికంగా కోల్పోతుంది. కనుక ఈ వ్యాధికి గురైన రోగికి వెంటనే ద్రవపదార్థాలు ఇవ్వాలి. కొబ్బరి నీరు, మంచినీరు, మజ్జిగ మొదల్కైనవి ప్రారంభం నుంచి ఇవ్వాలి. డీహైడ్రేషన్ నివారణకు కాచి చల్లార్చిన ఒక గ్లాసు నీటిలో రెండు స్పూన్ల పంచదార, చిటికెడు ఉప్పు కలిపి ఇవ్వాలి. లేదా ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ ఇవ్వాలి. అతిసార వ్యాధికి గురైన వ్యక్తి నోటితో ద్రవ పదార్థాలు తీసుకోగలిగినంత వరకూ సెల్కెన్ అవసరం రాదు. నోటితో ఏమీ తీసుకోలేని స్థితిలో ఇంట్రావీనస్ ద్వారా సెల్కెన్‌ను డాక్టర్ల సమక్షంలో ఇవ్వవలసి ఉంటుంది.

# త్వరగా వాహన మరమ్మత్తులు పూర్తి చేయండి

**నగర మేయర్ గుండు సుధారాణి**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** యుద్ధప్రాతిపదికన వాహన మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. హనుమకొండలోని బాలసముద్రంలో బల్దియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాహన షెడ్డును శనివారం మేయర్ ఆకస్మికంగా తనిఖీ చేసి వాహనాలకు కొనసాగుతున్న మరమ్మత్తులు, షెడ్డులో చేపట్టాల్సిన సివిల్ పనుల నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ షెడ్డులో అంతర్గత రహదారులు, డ్రైన్స్, సివిల్ పనులను వెంటనే పూర్తి చేయాలనీ అన్నారు. వాహన షెడ్డులో స్మార్ట్ సిటీ నిధులతో సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ సివిల్ పనులలో భాగంగా పైప్ లైన్ వేసే క్రమం లో తవ్విన మట్టిని తిరిగి అదే మట్టితో పూర్చడం వల్ల వర్షాకాలం నేపద్యం లో షెడ్డు ఆవరణ అంతా బురదమయం కావడం పట్ల మేయర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ అట్టి మట్టిని తక్షణమే తొలగించి డస్ట్ మొరం వేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. మరమత్తుల కోసం వచ్చే స్వచ్ఛ ఆటోలు, ట్రాక్టర్ లు, తిప్పేర్లు, జె సి బి, తదితర అన్ని రకాల వాహనాల పరిపాలన పరమైన అనుమతుల ప్రక్రియ త్వరగా ముగించి 2-3 రోజుల్లో మరమత్తులు పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారు. బాలసముద్రంతో పాటు పోతన నగర్ సెకండరీ ట్రాన్సర్ఫేషన్ పనుల్లో వేగం పెంచి త్వరితంగా పుర్తయ్యేలా పర్యవేక్షించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ లు ప్రవీణ్ చంద్ర రాజయ్య, డి ఈ సంతోష్ బాబు, ఏ ఈ సంతోష్ కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేయాలి

### తాటిపాముల వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** శాసనసభ ఎన్నికల ముందు బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీహక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించడం, బీసీకమిషన్ త్వరగా రిజర్వేషన్లకు సంబంధించిన నివేదిక ఇవ్వాలని కోరడం హర్షణీయమన్నారు. రాష్ట్రంలో బీసీ కులగణన యుద్ద ప్రాతిపదికన నిర్వహించి కులాల జనాభా లెక్కలను తేల్చాలన్నారు. ఇప్పటికే సామాజిక, ఆర్థిక, రాజకీయ అన్ని రంగాలలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని దానిని దృష్టిలో పెట్టుకుని తక్షణమే బీసీల డిమాండ్లు పరిష్కరించాలన్నారు. రాష్ట్ర జనాభాలో సగానికి పైగా బీసీలకు బడ్జెట్ లో తగిన విధంగా నిధులు కేటాయించకపోవడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా పునరాలోచన చేసి బీసీల సంక్షేమానికి ఉపాధికి అభివృద్ధికి 25 వేల కోట్లు కేటాయించేందుకు తగిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### రేపే రాష్ట్ర కౌన్సిల్ సమావేశం..

రాష్ట్రంలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించేందుకు బీసీ హక్కుల సాధన సమితి విస్తృత సమావేశం రేపు హైదరాబాద్ హిమాయత్ నగర్ లోని రాజబహదూర్ గౌర్ హాల్ లో నిర్వహిస్తున్నట్టు వెంకట్రాములుతెలిపారు.

## యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలి

### సామాజిక వేత్త నిమ్మల శ్రీనివాస్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అవకాశాలు అరుదుగా వస్తాయని తెలివైన వారు వాటిని తమకు అనువుగా మలచుకోవాలని ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ అన్నారు. 90 రోజులలో 30 వేల ఉద్యోగాల ప్రభుత్వ ప్రకటనను మరొక సువర్ణావకాశంగా ఉద్యోగ సాధన ఏకైక లక్ష్యంగా భావించి ఉద్యోగ నియామక పరీక్షలకు అహోరాత్రులు నిద్రా, ఆహారాలు మాని శ్రమిస్తున్న ఉద్యోగార్థులు మరింత కష్టపడితే వారి లక్ష్యాన్ని సాధించవచ్చన్నారు. మీకోసం మీ తల్లిదండ్రులు కంటున్న కలలను నెరవేర్చాలని అన్నారు. ప్రభుత్వం ఇలాంటి ప్రకటనలు చేస్తుందిలే ఈ ఉద్యోగాలు వస్తాయా? లేదా? అంటూ కొంతమంది చేసే వ్యాఖ్యలను పట్టించుకోకుండా తప్పక వస్తుందన్న నమ్మకంతో అబ్దుల్ కలాం అన్న మాటలు “మన జననం ఒక సాధారణమైనదే కావచ్చు కానీ మన మరణం ఒక చరిత్ర సృష్టించేదిలా ఉండాలి” ఒకసారి జ్ఞప్తికి తెచ్చుకొని, కృత నిశ్చయంతో మరింత శ్రమపడి జీవితంలో స్థిరపడి పదిమందికి సాయపడేలా ఉండాలని ఆయన హితవు పలికారు.

## కోనో కార్పస్ చెట్లను తొలిగించాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గత ప్రభుత్వం హరిత హారంలో కోనో కార్పస్ చెట్లను నాటడం వలన శ్వాస కొస సమస్యలు వచ్చే అవకాశం ఉన్నాయని జాతీయ బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి పవన్ అన్నారు. ఈ సందర్బంగా శనివారం పవన్ మాట్లాడుతూ కోనో కార్పస్ చెట్లను కొన్ని రాష్ట్రాల్లో నిషేధించారని కాబట్టి, హనుమకొండ లో ఉన్న ఈ మొక్కలను గుర్తించి వాటిని తొలిగించాలని మునిసిపల్ అధికారులను కోరారు. హనుమకొండ జిల్లాలో కుక్కల వలన అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వాటి పై కూడా దృష్టి పెట్టి కుక్కలను జన సంచారం లేని ప్రదేశంలో వదిలిపెట్టాలని కోరారు. ప్రతి వాడలో ఇలాంటి సమస్యలతో బాధ పడుతున్నారని, వీటిపై దృష్టి పెట్టి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## యూత్ కాంగ్రెస్ హనుమకొండ జిల్లా అధ్యక్ష బరిలో పల్లకొండ సతీష్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాంగ్రెస్ పార్టీ యూత్ హనుమకొండ జిల్లా అధ్యక్షపదవికి గోపాల్ పూర్ కు చెందిన పల్లకొండ సతీష్ పోటీ చేస్తున్నట్టు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా శనివారం సతీష్ మాట్లాడుతూ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడిగా గెలిపించినట్లయితే అందరికి అందుబాటలో ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని సతీష్ అన్నారు. ఆగష్టు 5 నుంచి సెప్టెంబర్ 5 వరకు జరిగే ఎన్నికల్లో పోటీలో ఉన్నట్లు తెలిపారు. ఆన్ లైన్ ద్వారా తనకు ఓటు వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించే విధంగా చూడాలని కోరారు.

# ఘనంగా మహా జనసభ

### హాజరైన మార్నేని రవీందర్ రావు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ డిస్టిక్ట్ కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం హనుమకొండలోని డీసీసీబీ సెంట్రల్ బ్యాంక్ కార్యాలయంలో నిర్వహించిన మొదటి మహా జన సభలో తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆఫీసర్స్ అసోసియేషన్ మొదటి మహా జన సభకు నన్ను ముఖ్య అతిథిగా ఆహ్వానించడం ఆనందంగా ఉందన్నారు. కో- ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఆఫీసర్స్ సేవలు మాకు ఎంతో సంతృప్తిని కల్గిస్తున్నాయన్నారు. బ్యాంక్ ఉద్యోగస్తుల సమస్యలు నేరుగా తన దృష్టికి తీస్కొని రావొచ్చని, పాలక వర్గంతో కలిసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. సీపీఓ





(కామన్ పూల్) వ్యవస్థను రద్దు చేయడానికి మావంతు కృషి చేయడం వల్ల నేడు బ్యాంక్ ఉద్యోగస్తులు ఆనందంగా ఉన్నారన్నారు. సీనియారిటీ ప్రకారం పదోన్నతులు కల్పిస్తామని, జిల్లా బ్యాంకుల అభివృద్ధికి మనం అందరం కలిసి కట్టుగా కృషి చేద్దామన్నారు. తన వంతు సహకారం మీ అసోసియేషన్ కు ఎల్లవేళలా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టేస్కాబ్ వైస్ చైర్మన్ సత్తయ్య, డీసీసీబీ మహబూబ్ నగర్ చైర్మన్ వెంకటయ్య, డీసీసీబీ అదిలాబాద్ చైర్మన్ బోజా రెడ్డి, డీసీసీబీ మెదక్ చైర్మన్ దేవేందర్ రెడ్డి, తెలంగాణ డిస్టిక్ట్ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రియాజుద్దీన్, ప్రధాన కార్యదర్శి సర్వేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్, అసోసియేషన్ సభ్యులు ప్రభాకర్, ఉదయశ్రీ, కురువ నాయక్, అజయ్ రెడ్డి, చందర్ రావు, విశ్వేశ్వర్, స్రవంతి, కృష్ణ ప్రసాద్, శైలజ, అజయ్ వివిధ జిల్లాల కో-ఆపరేటివ్ బ్యాంక్ జనరల్ మేనేజర్, ఏజీఎం, డీజీఎంలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ దిష్టి బొమ్మ దహనం



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పట్టణ కేంద్రంలోని స్థానిక గాంధీ చౌరస్తాలో శనివారం గత నాలుగు రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఎలాంటి బడ్జెట్ ను కేటాయించకుండా అన్యాయం చేయడాన్ని ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సంయుక్తంగా మాట్లాడుతూ గత నాలుగు రోజుల క్రితం పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు మొండి చేసి చూపించడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రజలు 8 మంది బీజేపీ ఎంపీలను గెలిపించినా, ఆ ఎంపీలు కూడా తెలంగాణ రాష్ట్రానికి జరిగిన అన్యాయం గురించి మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు. మోడీ, బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి చేసిన అన్యాయాన్ని, కుట్రలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. యావత్తు తెలంగాణ ప్రజలు కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని, తెలంగాణ బీజేపీ ఎంపీలను నమ్మే పరిస్థితులలో లేరంటూ ఎద్దేవా చేశారు. త్వరలోనే ఎన్డీఏ ప్రభుత్వం కూలడానికి సిద్ధంగా ఉందని, రాబోయే రోజుల్లో కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ గ్రామాలకు చెందిన గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారత శాస్త్ర విజ్ఞాన గని అబ్దుల్ కలాం

### బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** భారత శాస్త్ర విజ్ఞాన గని భారత రత్న డా.ఏపీజే అబ్దుల్ కలాం అని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం డా.ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి కార్యక్రమాన్ని పులి రజినీకాంత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కలాం సేవలు ఈ దేశం మరవదని, మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆయన కీర్తి అజరామరం అని అన్నారు. అణు ఆయుధ రూపకల్పనలో, క్షిపణుల తయారీలో ఆయన కృషి ప్రపంచానికే మార్గదర్శమైందన్నారు. ఆయన జీవితం ఎంతో మంది విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తోందని, శాస్త్రసాంకేతిక రంగాల్లో భారతదేశ ఖ్యాతిని ప్రపంచ స్థాయిలో నిలిపిన మహనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీనారాయణ, జోరిక రమేష్, సీనియర్ నాయకులు నయీమొద్దీన్, జానకీ రాములు, బుద్దె వెంకన్న, రామ్మూర్తి, మాలకుమ్మరి పరుశురామలు, రాజు, రాజ్‌కుమార్, ఖలీల్, ఇస్మాయిల్, అనిల్, ప్రశాంత్, రాకేష్ యాదవ్, చాగంటి రమేష్, మహేష్, రఘు, వరుణ్, హరి కృష్ణ తరితరులు పాల్గొన్నారు.

# చినుకు పడితే చిత్తడే..

### నరకయాతన పడుతున్న కాలనీ వాసులు

### పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు



**వరంగల్ వాయిస్, పరకాల :** మండలంలోని నాగారం గ్రామంలో అంబేద్కర్ కాలనీ వాసులు వర్షా కాలంలో బయటికి రావాలంటే నరకయాతన అనుభవిస్తున్నారు. గత వారం రోజులుగా ఎడతెరపి కురుస్తున్న వర్షాల వల్ల ఆ కాలనీ మొత్తం నీటి మయం అయ్యి గుంతలు ఏర్పడి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రంలో కనీస అభివృద్ధి జరగని ప్రాంతం ఏదైనా ఉందంటే అది కేవలం నాగారం అంబేద్కర్ కాలనీ మాత్రమే. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ పగటి పూట మట్టి రోడ్ల మీద నడవాలంటే ఎక్కడ జారి పడిపోతామోనన్న భయం.. రాత్రి వేళల్లో కాలనీకి వెళ్లాలంటే వీధి లైట్లు ఉండవు. రాత్రి వేళల్లో రోడ్ల మీద నడుస్తూ చాలా మంది పాములు, తేళ్ల కాటుకు గురికావడం జరిగింది. సరిగ్గా కొళాయి నీళ్ళు కూడా రావడం లేదు. సైడ్ కాల్వల నిర్మాణం చేపట్టక పోవడం వల్ల డ్రైనేజీ నీరు రోడ్ల మీదికి రావడంతో ఈగలు, దోమలు, పందుల వలన జ్వరం, గున్యా, టైఫాయిడ్ వంటి వ్యాధులు సోకి కాలనీ వాసులు రోగాల బారిన పడుతున్నారు. పాలకులు మారినా,ప్రభుత్వాలు మారినా కాలనీ సమస్యల్ని పట్టించుకునే వారే లేరని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, స్థానిక ప్రజా ప్రతినిధులు వెంటనే కాలనీలో అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. లేకుంటే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని కాలనీవాసులు హెచ్చరించారు.

# అసైన్డ్ భూములకు హక్కులు కల్పిస్తూ బిల్లు ప్రవేశపెట్టాలి



## ఏబీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్

**వరంగల్ వాయిస్, ములుగు :** తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో అసైన్డ్ భూములపై సంపూర్ణ యాజమాన్య హక్కులను కల్పిస్తూ అసైన్డ్ భూముల చట్టం-1977ను రద్దు బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలని అందుకు రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క చొరవ చూపాలని ప్రముఖ న్యాయవాది, అసైన్డ్ భూమి సమితి (ఏబీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్ డిమాండ్ చేశారు. శనివారం ములుగు జిల్లా కేంద్రంలో ఏబీఎస్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ విచ్చేసిన వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో పీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసైన్డ్ భూములకు పూర్తి హక్కులు కల్పించి వాటిని పట్టా భూములుగా మారుస్తామని హామీ ఇచ్చారని, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని గుర్తు చేశారు. ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ ముంజాల భిక్షపతి మాట్లాడుతూ అసైన్డ్ భూముల చట్టం రద్దయ్యి అసైన్డ్ భూముల అమ్మకం, కొనుగోలు, గిఫ్ట్, మార్టిగేజ్, లీజు రిజిస్ట్రేషన్ కార్యాలయాల ద్వారా జరగాలని, ఇందుకోసం రైతులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షుడు గోల్కొండ బుచ్చన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ల్యాదెల్ల అశోక్, జిల్లా ఇంచార్జి కుర్రి దినాకర్, తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు కోరే రవి యాదవ్, దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, ఏబీఎస్ నాయకులు బాల్య రవి, ఓరుగంటి ప్రశాంత్, పారునందుల శ్రీనువాస్, మారేపెల్లి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏకశిల ప్రైమ్‌లో వర్షపు దినోత్సవ వేడుకలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఏకశిలప్రైమ్ పాఠశాలలో వర్షపు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏకశిల విద్య సంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఏకశిల విద్యాసంస్థల డైరెక్టర్ భేతి కొండల్ రెడ్డి పాల్గొని వర్షపు దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. తెలంగాణలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలతో సుఖసంతోషాలతో అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. జీవావరణ సమతుల్యత కాపాడడంలో వర్షాలు ఎంతగానో ప్రధాన పాత్ర వహిస్తాయని తెలియజేశారు. వర్షాలు కురవడం వల్ల జరిగే ఉపయోగాలను గురించి విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ మణికుమార్, స్టాఫ్ ఇంచార్జి విజయ్ కుమార్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు జరీనా జ్యోత్స్న, సుమాంజలి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# సారలమ్మ పూజారి మృతిపై మంత్రుల దిగ్భ్రాంతి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వనదేవతలు శ్రీ సమ్మక్క- సారలమ్మ పూజారి కాక సంపత్ మృతి పట్ల రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క, అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్న తీవ్ర అస్వస్థతకు గురై మరణించడం భాదకరం అని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని ఒక ప్రకటనలో తెలియజేశారు.

# శ్రీ వేద పాఠశాలలో ఘనంగా మినీ బోనాలు



**వరంగల్ వాయిస్, శాయంపేట :** పెద్దకోడపాకలోని శ్రీవేద పాఠశాలలో మినీ బోనాల పండుగను శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు బోనాలను అలంకరించుకొని నెత్తిపై ఎత్తుకొని ఆటపాటలతో నృత్యాలు చేస్తూ సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా బోనాలు నిర్వహించుకుంటామన్నారు. బోనాల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలిసే విధంగా మినీ బోనాల పండుగను పాఠశాలలో నిర్వహించడం జరిగిందన్నారు. పాఠశాల ఉపాధ్యాయునులు వేద, ప్రియాంక, సల్మా, కీర్తిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# 29న పోస్టాఫీస్ పథకాలపై అవగాహన



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** డాక్ కమ్యూనిటీ డెవలప్ మెంట్ ప్రోగ్రాంలో భాగంగా ఈనెల 29న హనుమకొండ సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరెండెంట్ ఆఫ్ పోస్ట్ మూల రమాదేవి ఆధ్వర్యంలో భట్టుపల్లి గ్రామంలో పోస్టాఫీస్ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నారు. పోస్టాఫీస్ లో ఉన్న అన్ని పథకాలు ప్రజలకు చేరువ చేయడంతో పాటు ప్రజలందరూ ఉపయోగించుకునేలా అవగాహన కల్పించడం ఆ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. గ్రామ ప్రజలందరూ ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# స్వధార్ వసతిగృహంలో ఆరోగ్య శిబిరం




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అనురాగ్ హెల్పింగ్ సొసైటీ, ది.నేషనల్ కన్జుమర్ రైట్స్ కమిషన్ నేషనల్ జాయింట్ సెక్రటరీ ఆధ్వర్యంలో చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి స్వధార్ వసతిగృహం మహిళలకు శ్రీ గణపతి సచ్చిదానంద స్వామివారి ట్రస్ట్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి డాక్టర్ లక్ష్మీనారాయణ గారిచే వైద్య పరీక్షలు చేయించి ఉచిత మందులను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరాలుగా పేద పిల్లలకు, అనాథలకు, దివ్యాంగులకు, మహిళలకు, వృద్ధులకు ప్రతి రెండు నెలలకు ఒకసారి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వాటిని వినియోగించుకోవాలని, ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలమన్నారు. వైద్యం చాలా ఖర్చుతో కూడుకున్నదని కొందరు డాక్టర్ ఫీజు సైతం కట్టుకోలేని పేదరికంతో ఉన్నారని వారి కోసమే ఈ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నమని డాక్టర్ అనితా రెడ్డి తెలిపారు. డాక్టర్ కంటెం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వర్షకాలంలో ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధులు ఎక్కువగా వస్తాయని, మంచి నీళ్లను ఎక్కువ తాగాలని, వేడి పౌష్టికాహారం తీసుకోవాలని, ఏదైనా ఇబ్బంది కలిగితే వైద్యులను సంప్రదించాలన్నారు. సొంత వైద్యం చేసుకుని ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని తెలిపారు. శారీరక, పరిసరాల పరిశుభ్రత ముఖ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి, శైలజ, అరుణ జ్యోతి, సిబ్బంది పిల్లలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



**వరంగల్ వాయిస్, గీసుకొండ :** మండలంలోని మచ్చాపురం గ్రామానికి చెందిన బీజేపీ శక్తి కేంద్ర ఇంచార్జి కంబాల శ్రీనివాస్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోని మరణించగా వారి పార్ధీవ దేహానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, హుజురాబాద్ నియోజకవర్గం ప్రభారి డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నిమ్మగడ్డ జాన్ విక్రమ్, ముల్క ప్రసాద్, మొలుగూరి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ కక్కెర్ల శ్రీనివాస్, మచ్చపూర్ బూత్ అధ్యక్షుడు నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శులు కోంగర రవికుమార్, మరిపుడి శ్రీనివాస్, అరకట్ల ప్రవీణ్, కూతురు రాజు, చొక్కాం శ్రీనివాస్, గట్ల భిక్షపతి, మరిపుడి రోశయ్య, బుర్ర నాగరాజు, సందీప్, ముకుందాం రాజన్ తదితరులు పాల్గొన్నారు.

# విహారయాత్రకు లక్ష కోట్లు మింగిన రాబందు బృందం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** లక్ష కోట్లు మింగిన రాబందు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఆయన మానస పుత్రిక అయిన కాళేశ్వరం ప్రాజెక్టును లక్షల కోట్లు మింగిన రాబందుల బృందం సందర్శన విహారయాత్రను పోలి ఉందని టీపీసీసీ గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ ఎద్దేవా చేశాడు. ఈ సందర్భంగా శనివారం రావుల వెంకట రమేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రాజెక్టులను ఎలా కట్టాలో లక్షల కోట్లు ఎలా వెనకేసుకోవాలో కేటీ రామారావు రాబందుల బృందానికి వివరించిన తీరు అద్భుతం అన్నారు. కేటీ రామారావుని ఆస్కార్ అవార్డుకి నామినేట్ చేయాలని ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేస్తున్నానని ఎద్దేవా చేశారు. చింత చచ్చినా పులుపు చావలేదు అన్నట్లు ప్రజలు ఓడించి ఇంట్లో కూర్చోబెట్టిన బీఆర్ఎస్ నాయకుల అహంకారం కొంచెం కూడా తగ్గలేదని రమేష్ గౌడ్ ఘాటుగా స్పందించారు.

# రోడ్డుపైకి డ్రైనేజీ నీరు

## పట్టించుకోని కౌన్సిలర్, అధికారులు



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని హుజురాబాద్ రోడ్డులోని పోచమ్మ ఆలయం నుంచి లలితా నర్సింగ్ హోమ్ దారి పొడవునా మూడు రోజులుగా ఏకధాటిగా కురుస్తున్న వర్షాలు కారణంగా పరకాల పట్టణంలోని ప్రధాన రహదారిలో ఉన్న డ్రైనేజీలు వర్షం నీటితో నిండి రోడ్డు మీదకు చేరుకుని విపరీతమైన దుర్వాసనను వెదజల్లుతూ నివాసితులకు ఇబ్బందిగా ఉంది. గత మూడు రోజుల నుంచి ఈ బురద కారణంగా ఇంట్లో నుండి కాలు బయటికి పెట్టలేని పరిస్థితుల్లో ఉన్నట్లు అక్కడ నివసిస్తున్న ఇంటి యజమానులు, షాపుల యజమానులు చెబుతున్నారు. అయితే ఈ బురద దుర్వాసన కారణంగా తమ వ్యాపారాలు, గిరాకీలు చాలా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వినియోగదారులు బురదను దాటుకుని షాపులోకి రాలేకపోతున్నారని వాపోయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కౌన్సిలర్ స్పందించి ఈ సమస్యను పరిష్కరించి మమ్మల్ని సీజన్ వ్యాధుల నుంచి రక్షించాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.

## స్మార్ట్ సిటీ పనులు వెంటనే పూర్తి చేయాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** దసరా రోడ్డులో జరుగుతున్న స్మార్ట్ సిటీ పనులు అసంపూర్తిగా నిలిచిపోయిన వాటిని వెంటనే నిర్మాణ పనులు చేపట్టాలని మహానగర పాలక సంస్థ ఎస్సీ ప్రవీణ్ చంద్ర కాంట్రాక్టర్ కు సంబంధించిన ఇంజినీర్లను ఆదేశించారు. 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి దసరా రోడ్డు బీరన్న నగర్ ప్రజల ఫిర్యాదు మేరకు ఆ ప్రాంతంలో శనివారం పర్యటించారు. అక్కడ నెలకొన్న సమస్యలను గమనించి గత ఆరు మాసాల నుంచి లీకేజీ వల్ల నీళ్లు వృధాగా పోవుచున్న దాన్ని, కల్వర్టు నిర్మాణం లేక తవ్వి వదిలేసిన గుంతను చూసి, స్థానిక ప్రజలు పడుతున్న ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకొని వెంటనే మహానగర పాలక సంస్థ ఎస్సీ ప్రవీణ్ చంద్రకు తెలుపగా వెంటనే స్పందించి ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, కార్పొరేషన్ ఈ ఈ శ్రీనివాసరావు, డీఈ రవి కిరణ్, ఏఈ ముజామిల్, కాంట్రాక్టర్ ఇంజినీర్లు శ్రీనివాసరాజు, హర్ష, వందన్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన లీకేజీలను అరికట్టాలని, ఉర్సు గుట్ట ముందు బీరన్న నగర్ లో కల్వర్టులను వెంటనే ఏర్పాటు చేసేందుకు త్వరితగతిన పనులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

## సమత హైస్కూల్‌లో బోనాల వేడుకలు




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఆషాడమాసం బోనాల సందర్భంగా శనివారం కుమార్ పల్లి సమత హైస్కూల్ లో విద్యార్థిని, విద్యార్థులు బోనాలు, పోతురాజుల వేష ధారణలతో అందరిని అలరించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సమత స్కూల్ ప్రధానోపాధ్యాయులు కరుణాసాగర్ రావు, భారతి దీప ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ ఉత్సాహంతో పాల్గొన్నారు.

## జయశంకర్ ఫౌండేషన్ ఉచిత కంటి శిబిరం







**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** మండలం కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత కంటి శిబిరం నిర్వహించారు. అలాగే, కంటి సమస్యతో బాధపడే నిరుపేద వృద్ధులు సుమారు 50 మందికి ఈ క్యాంపులో సోమవారం పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సొంత ఖర్చులతో ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరిని కంటి ఆపరేషన్ కోసం కరీంనగర్ కంటి ఆసుపత్రికి తీసుకువెళ్లి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయిస్తామని ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి తెలిపారు. ఈ కార్యక్రమానికి కంటి స్పెషలిస్ట్ డాక్టర్ దత్త గౌడ్, డాక్టర్ సహాయకులు షంషేర్, బల్ల శ్రావణ్, చింతకింది రాజు, నేన్నాల మల్లికార్జున్, తదితరలు సభ్యులు పాల్గొన్నారు.

## కాళేశ్వరాలయంలో నిబంధనలకు తూట్లు

### కేటీఆర్ దర్శనంపై విమర్శలు



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరాలయంలో కేటీఆర్ కు నిబంధనలు వర్తించవా సామాన్య భక్తులకు ఒక న్యాయం ,కేటీఆర్ కు మరో న్యాయమా దేవస్థానం గర్భాలయంలో ఎవరైనా లుంగి పంచాతో వెళ్లే సంప్రదాయం దేవస్థానంలో ఉంది. ఎవరైనా లుంగి పంచ పైనే కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకోవాలి .. కానీ, కేటీఆర్, వారి ఎమ్మెల్యేలు, ఎంమ్మెల్సీలు, బీఆర్ ఎస్ నాయకులు మాత్రం పాయింట్ లు, షర్ట్స్ పై వెళ్లి దర్శనం చేస్కోవడం వివాదాస్పదంగా మారింది. కనీసం దేవస్థానం అధికారులు వారికి తెలియకపోతే తెలియజేయాలి కానీ, వారు కూడా అలానే దర్శనం చేయించడం ఏంటని పలువురు విమర్శిస్తున్నారు. అంటే సామాన్య ప్రజలకు ఒకలా.. రాజకీయ నాయకులకు మరోలా దర్శనం చేయించడం ఎంత వరకు కరెక్ట్ అని యూత్ కాంగ్రెస్ కాళేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షులు నిట్టూరి నగేష్ అన్నారు. అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# అడుగు తీసి అడుగు వేసేదెలా?

## అధ్వానంగా అంతర్గత రోడ్లు

### బురదమయంగా గ్రామ రహదారులు

**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** నాటు వేసే బురద పొలానికి ఏం తక్కువ కాదన్నట్లు గ్రామంలోని అంతర్గత రోడ్డు అధ్వానంగా తయారైంది. అడుగు తీసి అడుగు వేయాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రోడ్లపై నీరు నిలిచి కుంటలను తలపిస్తోంది. గుంత లోతు తెలియక జారి పడితే ఇక అంతే సంగతి అన్నట్టు ఉంది ఈ రోడ్డు పై ప్రయాణం.. పర్వతగిరి మండలంలోని ఏనుగల్లు గ్రామ పంచాయతీ పరిధిలోని అంతర్గత రోడ్డు బురదమయంగా మారి నడవలేని స్థితిలో ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో కూడా గ్రామంలోని అంతర్గత రోడ్లు బురదమయంగా మారి ఇబ్బందులు పడుతున్నామని స్థానిక ప్రజా ప్రతినిధులకు విన్నవించినా కనీసం తట్టెడు మట్టి పోయలేదని చెబుతున్నారు. ప్రస్తుతం వానాకాలం సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో ముసురేసిన వానతో అంతర్గత రోడ్లు చిత్తడిగా మారి నానా అవస్థలు పడుతున్నామని కాలనీ వాసులు అంటున్నారు. రోడ్డు పై గుంతలు ఏర్పడడంతో వర్షపు నీరు నిలిచి పొలాన్ని తలపిస్తుంది. దీంతో ఎవరైనా అటు వైపు వెళ్తే భారీ గుంతలో పడి ప్రాణాల మీదకు తెచ్చుకునే ప్రమాదం ఉంది మరో రెండు, మూడు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ



హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో బురద రోడ్డుపై తాము ఎలా వెళ్లేది అంటూ ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు.

### సమస్యలు పరిష్కరించాలి..

-ఎద్దు రాహుల్ (గ్రామస్తుడు)

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు స్పందించి తమ సమస్యలపై ప్రతేక దృష్టి సారించాలని, గ్రామాల్లోని అంతర్గత రోడ్లను సీసీ రోడ్డుగా నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. తమ గ్రామంలో బురదమయంగా మారిన రోడ్డు విషయంలో స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపి మొరం పోసి మరమ్మతు పనులు చేయించాలని వేడుకుంటున్నారు. తమ బాధలు తీర్చి, ప్రతి గ్రామాల్లోని అంతర్గత రోడ్లను సీసీ రోడ్లుగా నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు.

# ఘనంగా నవతరంగాలు ఛానెల్ ప్రారంభం



### హాజరైన ప్రముఖులు, పాత్రికేయులు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నవతరంగాలు ఛానెల్ ప్రారంభం శనివారం హనుమకొండలోని రాంనగర్ లో ఘనంగా ప్రారంభమైంది. బండి మొగిలి బానోత్ విజయ్ కుమార్ సారథ్యంలోని నవతరంగాలు ఛానెల్ విజయవంతంగా నడవాలని డీపీఆర్వో భానుప్రసాద్ ఆకాంక్షించారు. ఊహాజనిత వార్తలకు అవకాశం ఇవ్వకుండా, వాస్తవిక వార్తలనే ప్రసారం చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు మాట్లాడుతూ మీడియా రంగంలోకి కొత్తగా ప్రవేశిస్తున్న నవతరంగాలు ఛానెల్ ప్రజల సమస్యలను ప్రసారం చేయాలని సూచించారు. ఈ ప్రారంభోత్సవంలో సీనియర్ పాత్రికేయులు కంభాలపల్లి కృష్ణ మాట్లాడుతూ బండి మొగిలి ఆశయాలకు అనుగుణంగా నవతరంగాలు ఛానెల్ రూపొందిందని అభినందించారు. ఈ కార్యక్రమంలో వీసీకే రాష్ట్ర అధ్యక్షుడు డా.జిలుకర శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రెటరీ సదయ్య, వరంగల్ వాయిస్, ఎడిటర్, ప్రెస్ క్లబ్ పూర్వ అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి, జాయింట్ సెక్రటరీ వలిశెట్టి సుధాకర్, పాత్రికేయులు శివ, జడ్పీ సూపరింటెండెంటు నాగేశ్వరరావు, పోతుల కృష్ణమూర్తి, దరావత్ అశోక్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వరాష్ట్రంలో భిక్షమెత్తిన ఉద్యమ కళాకారులు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన పోరాటంలో ముందు నిలిచి ఉద్యమాలకు ఊపిరిపోసిన ఉద్యమ కళాకారులు నేడు రోడ్డున పడి భిక్షమెత్తుకుంటున్నారు. అమర వీరుల తర్వాత స్థానం కళాకారులదేనని నమ్మిచ్చి మోసం చేసిన కేసీఆర్ దొర పదేళ్ల పాలనలో కళాకారుల జీవితాలను ఆగం జేసింది. ఈ దొర పాలన.. మాకొద్దు అంటూ దొర రాజ్యానికి వ్యతి రేకంగా పాట పాడి దొరకు బుద్ధి చెప్పుండ్రు కళాకారులు. గోస తెలిసిన ఇందిరమ్మ రాజ్యం కోసం పాటలు పాడి రాజ్యాన్ని తెచ్చామన్నారు. అధికారంలోకి రాక ముందు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాగానే మూడు నెలలకే టీఎస్ఎస్ లో ఉద్యోగాలు ఇస్తామన్నారు. మూడు నెలలు పోయి ఎనిమిది నెలలు అయినా కళాకారులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని మండిపడ్డారు. ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి నేటి వరకు అనేకసార్లు కలిసిన కళాకారులను కనీసం పట్టించుకునే నాథుడే లేడన్నారు. అందుకే కళాకారులూ నేడు రోడ్డెక్కారు. అయ్యా ముఖ్య మంత్రి కళాకారుల పాటలతోనే తెలంగాణ రాష్ట్రం వచ్చింది. ఈ రాష్ట్రంలో ఉన్న ఉద్యమ కళాకారులకు న్యాయం చేయండి,





టీఎస్ఎస్ లో ఉద్యోగాల సంఖ్య పెంచండని, ఉద్యోగం ఇవ్వనివారికి ఉపాధి చూపండని, ఎస్సీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల మాదిరిగా కళాకారుల కోసమే ప్రత్యేకంగా ఒక్క కార్పొరేషన్ ఏర్పాటు చేసి సెల్ఫ్ ఎంప్లాయిమెంటు స్కీమ్ క్రింద పది లక్షల వరకు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వయస్సు పైబడిన కళాకారులను ఉద్యమ కళాకారులూగా గుర్తించి ఇరవై వేల రూపాయల పింఛన్ ఇవ్వాలన్నారు. శనివారం వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి కళాకారులు ప్రభుత్వ తీరుపై నిరసనగా భిక్షాటన చేశారు. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా సీఎం రేవంత్ రెడ్డికి తమ బాధలు తెలియాలని, ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలంటూ నినాదాలు చేస్తూ, కరపత్రాలు పంచుతూ, పాటలు పాడుతూ భిక్షాటన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సకల కళ సాంస్కృతిక మండలి రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం సుధాకర్, వారసత్వ కళల సంరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ కే రాజు, తెలంగాణ ఉద్యమ కళాకారుల వేదిక అధ్యక్షుడు బిర్రు సురేందర్, గుండెకారి సునీల్, పోలేపాక రమేష్, బరుపట్ల రవి, మహబూబాబాద్ అశోక్, తండా సదానందం, రవిరాజ్, రజినీ కాంత్, రాజు, తాటికాయల కృష్ణంరాజు, అర్జున్, సేవాగ్ శివ, రంగన్న, రమా, వైద్యుల రజిత, దప్పు కార్తీక్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగాన్ని విస్మరించిన కాంగ్రెస్

## పీడీఎస్‌యూ యూనివర్సిటీల జాతీయ కన్వీనర్ నాగేశ్వరరావు



**వరంగల్ వాయిస్, ఖమ్మం :** తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో విద్య రంగానికి సరిపడా నిధులు కేటాయించకుండా విద్యారంగా అభివృద్ధిని రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, విద్యా రంగాన్ని పరిరక్షించుకోవడానికి విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధం కావాలని పీడీఎస్ యూ యూనివర్సిటీల జాతీయ కన్వీనర్ ఎస్.నాగేశ్వర్ రావు విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని సీపీఐఎంఎల్ మాస్ లైన్ ఆఫీసులోనీ రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో పీడీఎస్ యూ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు పి.రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి విచ్చేసిన ఎస్.నాగేశ్వర్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా విధ్వంసానికి గురైన విద్యారంగాన్ని గాడిలో పెట్టి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ నేతృత్వంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్ లో అరకొరగా 7.3 శాతం నిధులు కేటాయించడం విద్యారంగాన్ని విస్మరించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలలో విద్యా ప్రమాణాలు దెబ్బతిని పూర్తి సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. విద్యారంగానికి కేటాయించిన నిధులు విద్యాసంస్థల నిర్వహణకు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది జీతభత్యాలకు మాత్రమే సరిపోతాయి తప్ప విద్యారంగ నాణ్యత ప్రమాణాలు, పరిశోధనల అభివృద్ధికి ఏమాత్రం సరిపోవని అన్నారు. గత మూడు సంవత్సరాలుగా విద్యార్థుల పెండింగ్ స్కాలర్ షిప్ , ఫీజు రీయింబర్స్ మెంట్, మెస్, కాస్మోటిక్ చార్జీలు తక్షణమే విడుదల చేయాలని, స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టళ్లకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్స్ కు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలకు నిలయాలుగా మారిన ప్రభుత్వ యూనివర్సిటీలు, కళాశాలలు, సంక్షేమ హాస్టల్స్, గురుకులాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతగా ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. లేకుంటే విద్యార్థి పోరాటాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. ఆజాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహా రావు, కాంపాటి పృథ్వీ, సహాయ కార్యదర్శి ప్రవీణ్, కోశాధికారి సురేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటేష్, సుమంత్ ,గణేష్, అనిల్, నరేందర్, సతీష్, తిరుపతి, రాకేష్, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆగష్టు 7 జాతీయ ఓబీసీ మహాసభను విజయవంతం చేయండి

## ఆరేగంటి నాగరాజు గౌడ్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మానవ సమాజానికి నాటి నాగరిక యుగం నుంచి నేటి ఆధునిక యుగం వరకు బీసీ ఉత్పత్తి కులాల సాంస్కృతిక, శ్రమ జీవితం నుంచే ఎన్నో అద్భుతాలు, ఈ నేలపై అవిష్కృతం అయ్యాయని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదని, కానీ నేడు ఈ ప్రజాస్వామ్య దేశంలో స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి 60 శాతం ఉన్న బీసీ ఉత్పత్తి కులాలకు రాజ్యాధికార వాటా దక్కటంలో అసంతృప్తి వ్యక్తం అవుతుందని కేయూ బీసీ విద్యార్థి సంఘం ఇంచార్జి ఆరేగంటి నాగరాజు అన్నారు. బీసీ ఉత్పత్తి కులాలు రాజకీయ చైతన్యం వైపు అడుగులు వేయనంత కాలం, ఈ దేశంలో అర శాతం ఉన్న అగ్ర కులాలు మాత్రమే ఈ దేశాన్ని పాలిస్తాయన్నారు. బీసీల జనాభా లెక్కలు తేల్చితే రాజకీయ రిజర్వేషల్లో వాటాల కల్పన జరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి, ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే బీసీ కులగణన చేపట్టి బీసీల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలనే ఏకైక లక్ష్యంతో బీసీ సంక్షేమ సంఘం పోరాడుతుందన్నారు. ఈ మహత్తర పోరాటానికి బిసి కులాలు రాజకీయ చైతన్యంతో కేంద్ర,, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేందుకు ఆగస్టు 7న పంజాబ్ లోని అమృతసర్ పట్టణంలో అఖిల భారత జాతీయ ఓబీసీ 9వ మహాసభ" నిర్వహిస్తున్నామని, ఈ మహాసభకు వరంగల్ ఉమ్మడి జిల్లా నుంచి బీసీ విద్యార్థులు, బీసీ యువత పెద్ద ఎత్తులో తరలి వచ్చి ఈ సభను విజయవంతం చేయాలని నాగరాజు గౌడ్ పిలుపునిచ్చారు.

# జేఎల్ఎం ప్రేమ్ దాస్ మృతదేహానికి విద్యుత్ ఉద్యోగుల నివాళి



**వరంగల్ వాయిస్, మొగుళ్లపల్లి :** మండలంలోని వేములపల్లి విద్యుత్ సబ్ స్టేషన్‌లో జేఎల్ఎంగా విధులు నిర్వహిస్తున్న డి.ప్రేమ దాస్ హఠాత్తుగా గుండెపోటుతో మృతి చెందారు. కాగా, మొగుళ్లపల్లి సెక్షన్ విద్యుత్ ఉద్యోగులు ప్రేమ్ దాస్ సొంత గ్రామమైన మలక్కపేటలో శనివారం మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యుత్ శాఖ డీఈ నాగరాజు ఆదేశాల మేరకు తక్షణ సాయం క్రింద రూ. 20 వేలు ఏఈ అడ్డగట్ల ప్రమోద్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజినీర్ హరీష్, ఐఎన్టీయూసి 327 జిల్లా అధ్యక్షుడు కట్ల సదయ్య, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ రాం చందర్, ఐఎన్టీయూసీ 327డివిజన్ సెక్రటరీ జక్కు రాజేందర్, లైన్ మెన్ శ్రీనివాస్, కొమురయ్య, రజాక్, ఆర్టిజన్ మధు తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ డిపోలో ప్రగతి చక్రం అవార్డుల ప్రదానోత్సవం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వృత్తిలో నైపుణ్యం ప్రదర్శించిన పలువురు ఆర్టీసీ ఉద్యోగులకు ప్రగతి చక్రం అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించడం జరిగింది. హనుమకొండ డిపో మేనేజర్ భూక్యా ధరమ్ సింగ్ ఆధ్వర్యంలో శనివారం డిపో ఆవరణలో జరిగిన కార్యక్రమంలో డీఎం మాట్లాడుతూ డ్యూటీలో అధిక ఆదాయం తెచ్చి సంస్థను మరింత ముందుకు తీసుకొని పోవాలన్నారు. ఇంధనాన్ని పొదుపుగా వాడి డిపోను ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు. ఎలాంటి బ్రేక్ డౌన్ లేకుండా బస్సులను మెయింటైన్ చేసి ప్రయాణికుల మన్ననలూ పొందాలన్నారు. విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ తమ ప్రతిభను కనబరిచి అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నారు. లక్షే లక్ష్యం కార్యక్రమంలో భాగంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల విజేతలకు, విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ఈ సందర్భంగా బహుమతుల ప్రదానం చేశారు. వీరిని ప్రతి ఉద్యోగి ఆదర్శంగా తీసుకొని పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సూపర్ వైజర్ నజియా సుల్తానా, మెకానిక్ సూపర్ వైజర్ వి.చంద్రశేఖర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# కట్కూరి సుజాత చిత్రపటానికి ప్రముఖుల నివాళి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణా రాష్ట్ర కాటన్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ, మెస్సేర్స్ శ్రీరాజ్ కాటన్ ఇండస్ట్రీస్ ప్రొఫయిటర్ కట్కూరి నాగభ్యూషణం మాతృమూర్తి కట్కూరి సుజాత ప్రథమ వర్ధంతి శనివారం ములుగురోడ్డు సునీల్ గార్డెన్ లో జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా పరిషత్ పూర్వ చైర్మన్ సాంబారి సామ్మారావు, వరంగల్ జిల్లా క్రెడై అధ్యక్షుడు, పాంచజన్య డెవలపర్స్ చైర్మన్ ఎర్రబెల్లి తిరుపతి రెడ్డి, తెలంగాణ కాటన్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కట్టూరి సత్యనారాయణ, తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్, సెక్రటరీ రాచర్ల పరమేశ్వర్, రాయపర్తి మాజీ సర్పంచ్ పర్నెం తిరుపతి రెడ్డి, తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి, ఢీంబాయ్ టీవీ సీఈవో వేముల సదానందం నేత, కట్కూరి రాజమౌళి, తదితరలు ఆమె చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పించారు.

# కల్లెపెల్లి అక్షితకు డాక్టరేట్ ప్రదానం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన కల్లేపెల్లి ఆక్షిత గత కొన్ని సంవత్సరాలుగా వైద్యరంగంలో సేవలందిస్తూ ఏషియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ, హెూసూరు, తమిళనాడు నుంచి డాక్టరేట్ అవార్డు పొందారు. తమిళనాడు హెూసూర్ క్లారెస్టా హెూటల్స్ లో శనివారం కల్లేపెల్లి అక్షిత నాడి వైద్య రంగంలో చేస్తున్న సేవలను గుర్తించి గౌరవప్రదమైన డాక్టరేట్ అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాస్టర్ వి. బాబు, విజయన్ ఏషియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ వ్యవస్థాపకుడు, అడ్వైసరీ బోర్డు, డా.కె.ఎ.మణికరణ్, ప్రెసిడెంట్ ఆఫ్ తమిళనాడు, డా. జ్ఞానశేఖర్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీసు కృష్ణగిరి కల్లెపెల్లి అక్షితను అభినందించి గౌరవ ప్రదమైన డాక్టరేట్ అవార్డు ప్రదానం చేశారు.

# ఆగస్టు 4న టాక్స్ రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల నాగరాజు



**వరంగల్ వాయిస్, ఖిలా వరంగల్ :** మండలంలోని ఖిలా వరంగల్ పడమరకోటలో గల అమరవీల స్తూపం వద్ద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల పట్ల అనుసరిస్తున్నకక్షపూరితమైన చర్యలు ఎండ కడుతూ కొన్ని డిమాండ్ల తో కలిగిన కరపత్రాన్ని టాక్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ అన్ని రంగాల్లో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ దాదాపు కోటి 50 లక్షల మంది అసంఘటిత కార్మికులు వివిధ రంగాలలో పనిచేస్తున్నారు. ముఖ్యంగా అడ్డమీద కూలీలు, పంబర్లు, రాడ్ వెండర్స్, మెకానిక్, ఇటుక బట్టిలలో కార్మికులు, రంపం మిల్లు కార్మికులు, ఆయిలు మిల్లు కార్మికులు, అగర్ బత్తీ తయారీ కార్మికులు, చేనేత కార్మికులు, పెట్రోల్ బంకు, షాపింగ్ మాల్ లో కార్మికులు, ఫ్యాక్టరీలలో పనిచేసే కార్మికులు, బీడీ కార్మికులు, చేతి వృతి కార్మికులు, ప్రింటర్స్ కార్మికులు, అపార్ట్ మెంట్ లలో పని చేస్తున్న వాచ్ మెన్ కార్మికులు, మునిసిపల్ చెత్త తీసే కార్మికులు, ఆటో డ్రైవర్స్ పరిస్థితి అయితే ఉచిత బస్సుతో వారి కుటుంబాలు రోడ్డు మీద పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేగాక, కాలానికి తగ్గట్టు జోమోటో, స్విగ్గి, ప్లిఫ్ కార్ట్, వంటి అన్ని రంగాలలో కార్మికులు గా పనిచేస్తున్నారు. అదేగాక సరైన ఉపాధి లేక కనీస వేతనాలు లేకుండా కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలలో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టులలో పనిచేస్తున్న వారందరిని పర్మినెంట్ చేయాలి, ఆ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల ప్రమాదాలు, సహజ మరణాలతో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు నష్టపరిహారం అందలేదని, కార్మిక శాఖ అధికారుల చుట్టూ తిరుగుతున్న ఎవరూ పట్టించుకోవడంలేదన్నారు. వరంగల్ జిల్లాలో కూడు, గూడు లేక 4 సంవత్సరాల నుంచి ప్రభుత్వ భూమిలో జక్కలొద్దిలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేద ప్రజలందరికి పక్క పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ పథకం కింద ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా వరంగల్ జిల్లా కన్వీనర్, రామ సురేందర్ నగర్, జక్కలొద్ది గ్రామ ఉపాధ్యక్షుడు గజ్జ చందు, మైదం రావన్న, డైమండు బాబు, గద్దల మహేందర్, పులిచర్ల భాస్కర్, కాంపెల్లి దాసు, దాడిపెల్లి కర్ణాకర్ పాల్గొన్నారు.



# అల్లరి నరేశ్ కొత్త సినిమా ప్రారంభం

వరుస సినిమాలతో ప్రేక్షకులను పలకరించే అల్లరి నరేశ్ తాజా సినిమా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. మెహర్ తేజ్ దీనికి దర్శకత్వం వహించనున్నారు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ వచ్చే వారం నుంచి మొదలుకానున్నట్లు చిత్రబృందం తెలిపింది. 'మీరు అతని కంటి నుంచి తప్పించుకోలేరు' అనే క్యాప్షన్‌తో దీనికి సంబంధించిన ఫొటోలను నిర్మాణ సంస్థ షేర్ చేసింది. నరేశ్ 63వ చిత్రంగా తెరకెక్కనున్న ఇందులో యంగ్ హీరోయిన్ రుహానీ శర్మ కీలకపాత్రలో కనిపించనున్నారు. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ఇది రానుంది. దీపికా పదుకొణెతో ఇంటిమేట్ సీన్స్.. భయాందోళనకు గురయ్యా: బాలీవుడ్ నటుడు 'ఆ.. ఒక్కటీ అడక్కు' అంటూ ఇటీవల నవ్వులు పంచిన అల్లరి నరేశ్ ప్రస్తుతం 'బచ్చల మల్లి'తో బిజీగా ఉన్నారు. సుబ్బు మంగదేవి దీన్ని తెరకెక్కిస్తున్నారు. నరేశ్ మాస్ రగ్గడ్ లుక్‌లో మునుపెన్నడూ చూడని విధంగా కనిపించనున్న ఈ చిత్రంలో ఆయన సరసన అమృత అయ్యర్ ఆడిపాడనున్నారు.




## బోనాల కానుకగా నేడు మిస్టర్ బచ్చన్ టీజర్ విడుదల

మాస్ మహరాజా రవితేజ, దర్శకుడు హరీశ్ శంకర్ కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్'. 'నామ్ తో సునా హోగా' అనేది ఈ సినిమా ట్యాగ్‌లైన్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి షో రీల్‌తో పాటు పాటలు విడుదల చేయగా ఫుల్ రెస్పాన్స్ వచ్చింది. అయితే ఈ సినిమాను ఇండిపెండెన్స్ కానుకగా ఆగష్టు 15న విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించిన విషయం తెలిసిందే. విడుదలకు ఇంకా 18 రోజులే ఉండడంతో ప్రమోషన్స్ వేగం పెంచింది. ఇందులో భాగంగా ఈ మూవీ నుంచి టీజర్ అప్‌డేట్‌ను ప్రకటించింది చిత్రయూనిట్. ఈ మూవీ టీజర్‌ను బోనాల పండుగ కానుకగా ఆదివారం విడుదల చేయనున్నట్లు తెలిపింది. మిరపకాయ్ సినిమా తర్వాత రవితేజ, హరీశ్ శంకర్ కాంబోలో ఈ సినిమా వస్తుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. రవితేజ ఈ చిత్రంలో అమితాబ్‌బచ్చన్ అభిమానిగా కనిపించనున్నాడు. ఈ చిత్రంలో రవితేజ ఇన్‌కమ్ టాక్స్ ఆఫీసర్‌గా కనిపించబోతున్నాడు

## బ్లడీ ఇష్క్.. సాగతీత సినిమా




అవికా గోర్, వర్ధన్ పూరి ప్రధాన పాత్రల్లో రూపొందిన చిత్రం 'బ్లడీ ఇష్క్'. ఓటీటీ 'డిస్నీహాట్‌స్టార్'లో ఈ మూవీ శుక్రవారం విడుదలైంది. థియేటర్లలో విడుదలే లక్ష్యంగా రూపొందినప్పటికీ కొన్ని సినిమాలు నేరుగా ఓటీటీలో రిలీజ్ కావడం గమనార్హం. ఆ జాబితాలోదే 'బ్లడీ ఇష్క్' చేరింది. అవికా గోర్, వర్ధన్ పూరి ప్రధాన పాత్రల్లో విక్రమ్ భట్ తెరకెక్కించిన చిత్రమిది.అనగనగా ఓ ఐలాండ్. అక్కడ ఇంద్రభవనం లాంటి ఇల్లు. ఆ ఇంట్లో రోమేశ్, నేహా దంపతులు (వర్ధన్ పూరి, అవికా గోర్) మాత్రమే ఉంటారు. భర్తతో ఉన్నప్పుడు ధైర్యంగానే ఉన్నా ఒంటరిగా ఉంటే మాత్రం నేహా భయపడిపోతుంటుంది. ఆ బంగ్లాలో ఏదో ఉందని అనుమానించే నేహాకు అందుకు తగ్గట్టే రాత్రి వేళ విచిత్రమైన శబ్దాలు వినిపిస్తుంటాయి. దీంతో, అదృశ్య శక్తి అదంతా చేస్తోందా? ఈ ఘటన వెనుక ఇంకెవరైనా ఉన్నారా? అనే ప్రశ్నలకు సమాధానాలు రాబట్టే ప్రయత్నం చేస్తుంది. ఇదే విషయాన్ని తన భర్తకు చెప్పగా అతడు మెల్లగా టాపిక్‌ను డైవర్ట్ చేస్తుంటాడు. రోమేశ్ అసలు విషయాన్ని దాచిపెట్టడానికి కారణమేంటి? నేహా ఊహించినట్టు అక్కడ దెయ్యం ఉందా? రోమేశ్ తండ్రి (రాహుల్ దేవ్), ఆయనకు కాబోయే రెండో భార్య (జెన్నీఫర్ పిచినటో) చావుకు కారకులెవరు? రోమేశ్ ఫ్యామిలీ గురించి పూర్తిగా తెలుసుకున్న నేహా చివరకు ఏం చేసిందనేది చిత్ర కథ. ఎడిటింగ్ టేబుల్ వద్దే సినిమా ఫలితం తెలిసిపోతుంది' అంటుంటారు సినీ పండితులు. అలా 'బ్లడీ ఇష్క్' టీమ్ జాగ్రత్తపడి స్ట్రెయిట్‌గా ఓటీటీలో రిలీజ్ చేసినట్టుంది. 'హారర్ థ్రిల్లర్' అంటూ ఈ సినిమాని ప్రచారం చేయడంతో ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. అయితే, మసిపూసి మారేడుకాయ చేసినట్టుగా అక్రమ సంబంధం చుట్టూ అల్లుకున్న కథను హారర్ కోణంలో చూపించారు. పెళ్లికి ముందు తన భర్త చేసిన తప్పిదం గురించి తెలిసిన భార్య ఎలాంటి నిర్ణయం తీసుకుందనేది క్లుప్తంగా ఈ సినిమా కథాంశం. నేపథ్య సంగీతంతో కొంతమేరకు ఉత్కంఠ క్రియేట్ చేయగలిగారు. హీరోయిన్ ప్రాణాపాయ స్థితిలో ఉండే ఎంట్రీ సీన్ ఏం జరిగిందోనన్న ఆసక్తి రేకెత్తించినా తర్వాత 'ఇందులో ఏం లేదు' అనే సంగతి ప్రేక్షకుడి అర్థమైపోతుంది. హీరోయిన్ గతమేంటో చెప్పే క్రమంలో తరచూ ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్స్ చూపించడంతో గందరగోళం నెలకొంది. తెరపై కనిపించేది తక్కువ పాత్రలే అయినా క్లారిటీ మిస్ అయింది. ఆ ఇంట్లో ఏదో ఉందని హీరోయిన్ అనడం.. హీరో మేనేజ్ చేయడం.. అతడు చెప్పింది తప్పని తెలుసుకున్న హీరోయిన్ ఫీలవడం.. ఈ సీక్వెన్స్‌తోనే ఫస్టాఫ్ పూర్తవుతుంది. అసలే సాగదీత అనుకుంటే మధ్యలో పాటలు ఇరికించి, ప్రేక్షకుడి సహనానికి పరీక్ష పెట్టారు. ఆ క్రమంలోనే రోమేశ్ తండ్రి, ఆయనకు కాబోయే రెండో భార్య ప్రస్తావన, లవ్- లస్ట్‌కు మధ్య తేడా ఏంటో దర్శక, రచయితలు తమదైన శైలిలో వివరించే ప్రయత్నం చేశారు. ప్రస్తుతానికి హిందీ ఆడియో మాత్రమే అందుబాటులో ఉంది.హారర్ టచ్ ఉన్న కథల్లో నటించడం అవికా గోర్‌కు కొత్తేమీ కాదు. 'రాజుగారి గది 3', '1920: హారర్స్ ఆఫ్ ది హార్ట్' వంటి సినిమాలతో థ్రిల్ పంచిన ఆమె ఇందులో నేహాగా మెప్పిస్తారు. జెన్నీఫర్ పిచినటో గ్లామర్ పాత్రలో కనిపిస్తారు.






## యానిమల్‌తో ఎంతో నేర్చుకున్నా.. తృప్తి దిమ్రీ

యానిమల్'తో సూపర్ సక్సెస్ సొంతం చేసుకున్న నటి త్రిప్తి దిమ్రీ. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె 'యానిమల్ పార్క్' గురించి స్పందించారు. రణ్‌బీర్ కపూర్, రష్మిక జంటగా నటించిన యాక్షన్ డ్రామా 'యానిమల్' ఇందులో జోయాగా కనిపించి యువత మనసు దోచేశారు నటి త్రిప్తి దిమ్రీ. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో పాల్గొని.. 'యానిమల్'పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ సినిమా తన కెరీర్‌కు ఏవిధంగా ఉపయోగపడిందనేది చెప్పారు. 'యానిమల్ పార్క్' గురించీ మాట్లాడారు. యానిమల్' నా కెరీర్‌కు ఎంతో ఉపయోగపడింది. దాని తర్వాత నాకు అభిమానులు ఎక్కువయ్యారు. నా గత చిత్రాలను చూస్తున్నారు. అందులో భాగమైనందుకు ఆనందంగా ఉన్నా. ఎంతోమంది గొప్ప నటీనటులతో వర్క్ చేయడం వల్ల ఎన్నో విషయాలు నేర్చుకున్నా. మా చిత్రానికి తీవ్ర విమర్శలు వచ్చినమాట వాస్తవమే. సినీరంగంలో ఇలాంటివి సాధారణమేనని నా భావన. ప్రతిఒక్కరూ ఏదోఒక సమయంలో ఇలాంటివి ఎదుర్కొంటూనే ఉంటారు అని తెలిపారు. నిజం చెప్పాలంటే.. సినీప్రియుల మాదిరిగానే నాక్కూడా 'యానిమల్ పార్క్' ఎప్పుడు మొదలవుతుందో తెలియదు. ఆ సినిమా కథ ఏమిటి? షూటింగ్ ఎప్పటినుంచి ప్రారంభిస్తారు? అనే విషయాలపై ఏమాత్రం అవగాహన లేదని చెప్పారు. 'యానిమల్'ను సందీప్‌రెడ్డి వంగా తెరకెక్కించారు. తండ్రీ తనయుల సెంటిమెంట్‌తో రూపొందించారు. ఇందులో తీవ్ర హింసను ప్రోత్సహించడం ఏం బాలేదంటూ గతంలో పలువురు బాలీవుడ్ దర్శక - నిర్మాతలు, రచయితలు విమర్శలు చేశారు. 'యానిమల్'కు కొనసాగింపుగా 'యానిమల్ పార్క్' రానుంది. 'యానిమల్ పార్క్' చిత్రీకరణను 2026లో ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నాం. మొదటిభాగం కన్నా మరింత భారీగా.. హింసాత్మకంగా.. ప్రేక్షకుల ఊహలకు అందని యాక్షన్ సన్నివేశాలతో దీన్ని తీర్చిదిద్దుతున్నా' అని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో సందీప్‌రెడ్డి వంగా తెలిపారు.

# పారిశుధ్య నిర్వహణలో అలసత్వం వద్దు

**బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే**

**1,2 డివిజన్లలోని పలు ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పర్యటన**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** పారిశుధ్య నిర్వహణలో అలసత్వాన్ని సహించేది లేదని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే హెచ్చరించారు. శనివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా సానిటేషన్ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి నగరంలోని 1,2 డివిజన్లలోని పలు ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఒకటవ డివిజన్ పరిధిలోని పెగడపల్లి, ముచ్చర్ల, పలివేల్పుల, విజయలక్ష్మి కాలనీతో పాటు కాకతీయ యూనివర్సిటీ ఫిల్టర్ బెడ్ ప్రాంతాలలో పర్యటించి సమర్థవంతంగా నిర్వహించుటకు సిబ్బందికి తన సూచనలు చేశారు. శానిటేషన్ పనుల పరిశీలనలో భాగంగా విధి నిర్వహణలో అలసత్వం వహించిన ఇద్దరు శానిటరీ ఇన్ స్పెక్టర్లు, ఇద్దరు జవాన్ లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కమిషనర్ సీఎంహెచ్ఓను ఆదేశించారు. అనంతరం కమిషనర్ పారిశుధ్య సిబ్బంది అటెండెన్స్ ను పరిశీలించి హాజరు వేసిన సిబ్బంది వారే అని నిర్ధారణ జరిపి గత రెండు రోజులుగా పారిశుధ్య సిబ్బంది నిర్వహించిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. హాజరు వేసిన సిబ్బంది ఏఏ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నారో ఆయా ప్రాంతాలకు వెళ్లి ప్రస్తుతం నిర్వహిస్తున్న పనులు ఏమిటి అని అడిగి తెలుసుకున్నారు. ముచ్చర్ల ప్రాంతం లో అర్బన్ మలేరియా సిబ్బంది నిర్వహించే రోజు వారి పనులను బయలజిస్ట్ ను అడిగి తెలుసుకున్న కమీషనర్ దోమల నివారణకు ఉపయోగించే పద్ధతులు ఏమని అడిగిన నేపద్యం లో దీర్ఘ కాలం నిల్వ గల నీటిలో దోమ లార్వాల నియంత్రణకు ఆయిల్ బాల్స్ వేయడం జరుగుతుందని ప్రజలకు అవగాహన కల్పనలో భాగం గా ఇళ్లలోని కూలర్లు టైర్లు కొబ్బరి చిప్పలలో నీరు నిల్వకుండా సూచనలు చేయడం జరుగుతుందని ఒకవేళ ఏదైనా పాజిటివ్ కేసు నమోదైతే సంబంధిత ప్రాంతంలో గ్యాంగ్ వర్క్ పనులు నిర్వహించి యుద్ధ ప్రాతిపాదికన లార్వాలను అరికట్టడం జరుగుతుందని దోమలు వృద్ధి చెందకుండా ఉండడానికి మలాథియాన్ ను స్ప్రే చేస్తామని ఫ్యాగింగ్ చర్యలు చేపట్టి దోమలు వృద్ధి చెందకుండా తెలియజేశారు. ఇంజనీరింగ్ అధికారులు రోడ్ల పైన గుంతలు లేకుండా తగు చర్యలు చేపట్టాలని అన్నారు.కాకతీయ యూనివర్సిటీ ఫిల్టర్ బెడ్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది అటెండెన్స్ ను పరిశీలించిన క్రమం లో సిబ్బంది షిఫ్ట్ ల వారిగా విధులు నిర్వహిస్తారని అధికారులు తెలిపారు.నీరు ఎలా శుద్దీకరణ జరుగుతుంది అనే అంశాన్ని ఇన్చార్జి ఎస్ ఈ ని అడిగి తెలుసుకున్న కమీషనర్ వర్షాకాలం నేపథ్యంలో నీరు కలుషితం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎస్సీ రాజయ్య, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, బయాలజిస్ట్ మాధవ రెడ్డి, సిటీ ప్లానర్ వెంకన్న, డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఏఈలు దొడ్డి పాటి హరికుమార్, రాగి శ్రీకాంత్, సానిటరీ ఇన్ స్పెక్టర్లు స్రవంతి, భాషా నాయక్, హెల్త్ అసిస్టెంట్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# మేధావుల అరుపులు అరణ్య రోదనలు

కలలుకన్నట్టుగా స్వాతంత్ర ఫలాలు?
నేటి వజ్రోత్సవాల నేపథ్యంలోనైనా
మూలవాసులదాకా చేరే క్రమంలో
మేధావుల గళాలు గొంతు చించుకున్నా!
వెలుగు జిలుగుల మాటేమో? కానీ..
ఇంకా చీకటి కోణమే కమ్ముకోంది!
దివిని భువికి దింపే నర్మగర్భ వ్యాఖ్యానాలు!
నాయకుల వాగ్ధానాలు శుష్కప్రియాలైనై!
అభివృద్ది ఆమడదూరం పరుగెత్తుతోంది!
అక్షరాస్యత ఎక్కి ఎక్కి ఏడుస్తోంది!
పేదరికపు గణాంకాలు గతి తప్పిపోయినై!
ఓ పక్క..చేయి చాపే చేతులు బారులు కడుతున్నై !
మరోపక్క..సంక్షేమ పథకాల పంథా
కొత్త పుంతా తొడిగింది!
ఆకలిదప్పుల మంట జ్వలిస్తోంది!
శ్రమదోపిడి అనునిత్యం చిగురిస్తూనేవుంది!
భూబకాసురుల భక్షణతో వనాలన్నీ భోరుభోరున
విలపిస్తున్నై!
మానవమృగపు వికృత చేష్టలతో
అడవి తల్లి అఘోరిస్తోంది!
కాలుష్యం కోరలు చాపి విషం కక్కుతోంది!
రైతుగోస సైరన్ కూతనే తలదన్నుతోంది!
నిరుద్యోగుల పోరుబాటకు సంకెళ్ళే శరణ్యమైనై!
భేరసారాల దోబూచులాటల నడుమ
ఉన్నత చదువు అతి ఖరీదైన సరుకైంది!
పేదోడి గొంతు ఉక్కిరిబిక్కిరౌతోంది!
చీటికి మాటికీ సమ్మెలు హర్తాళ్ళూ షరామామూలైనై!
సగటుజీవి మూగజీవిగా మారాడు!
అరచి అరచి గొంతు తడి ఆరిపోతోంది!
పెట్రోలు మంటసెగ పొగలు కక్కుతోంది!
నిలదీసే,నిగ్గుతేల్చే మేధావుల అరుపులు?
పసలేని అరణ్య రోదనలైనై!
అరచి గీపెట్టే గొంతులు నొక్కబడినై!
గొర్రెల్లా తలదించినంతకాలం
డూడూ బసవన్నల్లా తలలూపినంతకాలం?
చైతన్యం కొరవడినంతకాలం?
మేధావుల్ని సైతం పిచ్చోడిలా!
ఈడ్చుకెళ్ళే, చెఱబట్టే రోజొచ్చింది!
చివరికి చెఱసాలే శరణ్యమైంది!



- పరాంకుశం రఘు నారాయణ
గ్రామం: తొర్రూరు
మహబూబాబాద్ జిల్లా
చరవాణి : 9949749987

# డయల్ 100 ఫిర్యాదులపై వేగంగా స్పందించాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**




**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** డయల్ 100 ద్వారా వచ్చే ఫిర్యాదులపై అధికారులు, సిబ్బంది వేగంగా స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ పోలీస్ అధికారులు, సిబ్బందికి సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న బ్లూకోల్ట్స్, పెట్రో కార్ పోలీస్ అధికారులతో శనివారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా బ్లూకోల్ట్స్, పెట్రోకార్ పోలీస్ సిబ్బంది ప్రస్తుతం నిర్వహిస్తున్న విధులు తీరుతెన్నులపై అధికారులు వివరించడంతో పాటు ఫిర్యాదుదారులకు మరింత మెరుగైన సేవలందించేందుకుగాను తీసుకోవాల్సిన ముందుస్తు చర్యలపై సూచించారు. అనంతరం డయల్ 100 ఫిర్యాదులతో పాటు పెట్రోకార్ విధులు నిర్వహించే సమయంలో క్షేత్ర స్థాయిలో ఎదురౌవుతున్న సమస్యలను సిబ్బంది అధికారుల దృష్టికి తీసువెళ్ళారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ బ్లూకోల్ట్స్ సిబ్బంది సమయపాలన పాటిస్తూ, ఫిర్యాదులు వచ్చిన వెంటనే నిర్ధేశించిన సమయాల్లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో డయల్ 100 ఫిర్యాదులపై స్పందించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోకార్ సిబ్బంది కేవలం పెట్రోలింగ్ విధులే కాకుండా పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలకు సంబంధించి ముందస్తు సమాచారాన్ని సేకరించాలన్నారు. అలాగే కేడీలను, రౌడీ షీటర్లను నిరంతరం తనీఖీ చేయాలని, ముఖ్యంగా పెట్రోకార్, బ్లూకోల్ట్స్ సిబ్బంది కొన్ని సందర్భాల్లో సమయస్ఫూర్తి విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. అలాగే ప్రజలతో సున్నితంగా వ్యవహరిస్తూ పోలీస్ శాఖకు కిర్తీ ప్రతిష్టలు తీసుకరావాలని, నిజాయితీతో విధులు నిర్వహిస్తూ, ప్రతిభ కనబరిచిన సిబ్బందికి రివార్డులు ఉంటాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ రవి, ఏసీపీలు తిరుమల్, నందిరాం నాయక్, నర్సయ్య, భీంశర్మ, పార్థసారధి, జనార్థన్ రెడ్డితో పాటు, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డితో, వివిధ ఠాణాలకు చెందిన ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**ముగ్గురు ఇన్స్పెక్టర్ల బదిలీ..**

కమిషనరేట్ పరిధిలోని ముగ్గురు ఇన్ స్పెక్టర్లను బదిలీ చేస్తూ సీపీ అంబర్ కిషోర్ ఝూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో ఒ.రమేష్, పి.దామోదర్ రడ్డి, ఎం.రంజిత్ కుమార్ లకు స్థాన చలనం కలిగింది.

# కార్మిక చట్టాల సవరణకు వ్యతిరేకంగా రాష్ట్ర సదస్సు

**ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా వెంకట్**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కార్మిక వర్గ హక్కులకై కార్మిక చట్టాల సవరణకు వ్యతిరేకంగా ఆగష్టు 4న వరంగల్ లో రాష్ట్ర సదస్సు నిర్వహించనున్నట్లు లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా వెంకట్ ప్రకటించారు. ఈ సదస్సును కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమాన పనికి సమాన వేతనంతోపాటు మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలనీ ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో పని చేస్తున్న ప్రతి కార్మికునికి కనీస వేతనం రూ.25 వేలు చెల్లించాలని అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేసి ఇప్పుడు ఉన్న కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్లకు ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేసి వాళ్ళని ఆదుకోవాలన్నారు. ఇంకా మన దేశంలో 44 కోట్ల అసంఘటిత కార్మికులు తెలంగాణలో కోటి 50 లక్షల మంది కార్మికుల కోసం అసంఘటిత రంగాన్ని సమగ్రమైన చట్టం తీసుకురావాలని కోరుతూ ఆగష్టు 4వ తారీకున నిర్వహించనున్న సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దాసరి రమేష్, ఉమ, విజయ, జ్యోతి, మమత, సంధ్య, వినోద, నాగ మని, మమత, ఇందిర, శోభ పాల్గొన్నారు.

# 75 దాటిన వారిని సూపర్ సీనియర్లుగా గుర్తించాలి

**కాంతంశెట్టి లక్ష్మణరావు, విశాఖపట్నం**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వయసు 75 సంవత్సరాలు దాటిన వారిని సూపర్ సీనియర్లుగా ప్రకటించాలని విశాఖపట్టనానికి చెందిన కాంతంశెట్టి లక్ష్మణ రావు కోరారు. వీరికి ఆరోగ్య బీమా ప్రీమియంపై జీఎస్టీని మాఫీ చేయాలని, ప్రీమియాన్ని 50 శాతం తగ్గించాలని, ప్రజా రవాణాను 50 శాతం చెయాలని, మందులను కూడా 50 శాతం సబ్సిడీకి అందించాలని, బ్యాంక్ డిపాజిట్లపై 0.5 శతం ప్రిఫరెన్షియల్ వడ్డీ రేటును గతంలో మాదిరి ఒక శాతానికి పెంచాలని కోరారు. ఈ వయస్సు వారు ఆరోగ్య సంబంధిత సమస్యలతో ఎక్కువగా బాధపడుతున్నారని గుర్తు చేశారు. పిల్లలు ఉద్యాగాలను వెతుకుంటూ దూరంగా వెలుతున్నారని వెల్లడించారు. దీంతో వారు ఒంటిరిగా మిగిలిపోవాల్సి వస్తోందన్నారు. అందుకే పలు రాయితీలను సూపర్ సీనియర్లకు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని భావించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com